





RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 301 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 18-02-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### శానిటేషన్ బాగా లేకుంటే
# సస్పెండ్ చేస్తా

**రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు**

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, -మిగతా 2 లో



### అమెరికా భద్రతకు భంగం
## కలిగిస్తే ఊరుకోం

- రూల్స్ అతిక్రమిస్తే సహించేది లేదు
- ఎలాంటి వీసాలనైనా వెంటనే రద్దు చేస్తాం
- విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో

వాషింగ్టన్,

అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో విదేశీయులకు మరో వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ భద్రతకు వ్యతిరేకంగా వ్యవహరించే విదేశీయుల వీసాలను రద్దు చేసి వారిని వెనక్కు పంపించేస్తామని స్పష్టం చేశారు. అమెరికా ఈసా హక్కు కాదని గుర్తుంచుకోవాలన్నారు. అమెరికాకు వచ్చిన విదేశీ టూరిస్టులు, జర్నలిస్టులు, విద్యార్థులు అందరికీ ఈ హెచ్చరిక వర్తిస్తుందని అన్నారు. అమెరికా జారీ చేసే వీసాకు పలు పరిమితులు ఉంటాయని మంత్రి మార్కో రూబియో చెప్పారు. విదేశీ పర్యాటకులు వీటికి లోబడే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినా జనాలకు ఎందుకు బోధపడటం లేదో తనకు అర్థం కావటం లేదని కామెంట్ చేశారు. అమెరికా వీసాను తమ హక్కుగా విదేశీయులు భావించొద్దని అన్నారు. అది కేవలం ఒక అనుమతి మాత్రమేనని చెప్పారు.

-మిగతా 2 లో



### క్యూర్ పరిధిలో
## ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన ద్వారా లబ్దిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖరులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు -మిగతా 2 లో



### పెళ్లికి ముందే శారీరక
## సంబంధాలు సరికాదు

- వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా
- శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు

న్యూఢిల్లీ,

నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి,

-మిగతా 2 లో

## 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు



హైదరాబాద్,ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని -మిగతా 2 లో

### ఘనంగా కేసీఆర్
# జన్మదిన వేడుకలు

**తెలంగాణ భవన్‌లో 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు**

- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కేసీఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో -మిగతా 2 లో





### కఠిన షరతులతో
## ఐబొమ్మ రవికి బెయిల్

- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుక పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు
- భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు




హైదరాబాద్,

టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, -మిగతా 2 లో

### అస్సోంలో కాంగ్రెస్‌కు
## బిగ్ షాక్

- మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా
- బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం



గౌహతి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

అస్సాం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. అస్సాం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ పరిణామం తర్వాత అస్సాం సీఎం, బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ, బోరాను వ్యక్తిగతంగా కలువనున్నట్లు ప్రకటించారు. బోరా రాజీనామాపై హిమంత మాట్లాడుతూ.. -మిగతా 2 లో

### పాకిస్తాన్‌కు మరో
## షాకివ్వనున్న భారత్..

**వేసవిలో రావి నది నుంచి నీళ్లు బంద్**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సింధు నదీ జలాల ఒప్పందంతో తీవ్ర నీటి సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్‌కు ఇప్పుడు ఇండియా ఇంకో షాకివ్వబోతుంది. రావి నది నుంచి నీటి ప్రవాహాన్ని పూర్తిగా ఆపేయనుంది. ఈ అంశాన్ని జమ్మూ కాశ్మీర్ మంత్రి జావేద్ అహ్మద్ రానా సోమవారం వెల్లడించారు. పాకిస్తాన్‌తో ఇండియాకు సింధు నదీ జలాల ఒప్పందం ఉండేది. దీని ప్రకారం భారత సరిహద్దు, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాల్లోని నీటిలో పాకిస్తాన్‌కు -మిగతా 2 లో


## బంగ్లా సార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం

- ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు
- భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్

ఢాకా,

బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని,

-మిగతా 2 లో



## అమెరికా భద్రతకు భంగం
# కలిగిస్తే ఊరుకోం

(మొదటి తరువాయి)

వీసాలు పొందిన వారికి ప్రత్యేక చట్టపరమైన హక్కులు ఏవీ ఉండవని చెప్పారు. వీసా కచ్చితంగా ఇవ్వాలన్న రాజ్యాంగ నిబంధన ఏదీ లేదని అన్నారు. ’టూరిస్టుగా, స్టూడెంట్‌గా, జర్నలిస్టుగా ఈ దేశంలోకి వచ్చిన వారు అమెరికా జాతీయ భద్రతకు విఘాతం కలిగించే పనులు చేశారంటే మీ వీసాలను తీసేసుకుంటాం’ అని హెచ్చరించారు. వలసల నిరోధానికి అమెరికా ఇప్పటికే పలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. గత నెలలో ఏకంగా 75 దేశాల వారికి ఇమిగ్రెంట్ వీసాల జారీని నిలిపివేసింది. ఈ దేశాల వారు అమెరికా ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతున్నారని తెలిపింది.ం

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

(మొదటి తరువాయి)



పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.

ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం

(మొదటి తరువాయి)

పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

## కఠిన షరతులతో
# ఐబొమ్మ రవికి బెయిల్

(మొదటి తరువాయి)

ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# బంగ్లా సార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం

(మొదటి తరువాయి)

ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, ‘సెవెన్ సిస్టర్స్‘తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో చైనా, జపాన్, యూఎస్ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక ‘సిలిగురి కారిడార్‘కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.

# శానిటేషన్ బాగా లేకుంటే సస్పెండ్ చేస్తా

(మొదటి తరువాయి)



అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి తరువాయి)

సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్తుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

(మొదటి తరువాయి)

రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి్ ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి’గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# పాకిస్తాన్‌కు మరో షాకివ్వనున్న భారత్..

(మొదటి తరువాయి)

వాటా ఉంది. మన దగ్గర మిగులు జలాల్ని పాకిస్తాన్‌కు విడుదల చేయాల్సి వచ్చేది.అలాగే మన దేశంలో ఆయా నదులపై ప్రాజెక్టులు కట్టడానికి వీల్లేదు. కానీ, గత ఏడాది పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్తాన్‌తో ఈ ఒప్పందాన్ని ఇండియా రద్దు చేసుకుంది. అంటే ఇండియా నుంచి పాకిస్తాన్‌కు ప్రవహించే నదీ నీటిని ఇండియా ఆపేయొచ్చు. అలాగే ఇక్కడ నిర్మాణాలకు పాక్ అనుమతి అవసరం లేదు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లూ పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల్ని పూర్తి చేయాలని ఇండియా భావిస్తోంది. ఇప్పటికే హైడ్రో పవర్ ప్రాజెక్టు, ఇతర బ్యారేజీల నిర్మాణానికి రంగం సిద్ధం చేస్తోంది. ఇదే సమయంలో ఇప్పుడు రావి నదిపై షాపూర్ కండి బ్యారేజ్‌ను నిర్మిస్తోంది. దీని నిర్మాణం ముగింపు దశకు చేరుకుంది. మార్చి 31 నుంచి ఇది అందుబాటులోకి వస్తుంది. దీని ద్వారా రావి నదిపై నీటిని మనం నిల్వచేసుకోవచ్చు. ఇక పాకిస్తాన్‌కు ఈ నది నుంచి నీటి విడుదల ఉండదు. గతంలో ఇక్కడ బ్యారేజీ లేకపోవడం వల్ల నీటిని వృథాగా పాకిస్తాన్‌కు వదలాల్సి వచ్చేది. కానీ, ఇకపై పూర్తిస్థాయి నీటిని నిల్వ చేసుకుని ఇండియానే వాడుకుంటుంది. నిల్వ సామర్థ్యానికి మించి నీళ్లొస్తే అప్పుడు పాకిస్తాన్‌కు వదిలే ఛాన్స్ ఉండొచ్చు. ఈ నిర్ణయం ద్వారా జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి మేలు జరుగుతుంది. వేసవిలో నీటి ఇబ్బందులు తీరుతాయి. ముఖ్యంగా ఎక్కువ కరువు ఎదుర్కొంటున్న కథ్వా, సాంబా జిల్లాలకు మేలు జరుగుతుంది. ఇక ఈ నిర్ణయం ద్వారా పాకిస్తాన్ ఇబ్బంది పడుతుంది కదా’ అన్న ప్రశ్నకు జమ్మూ కాశ్మీర్ మంత్రి జావేద్ సమాధానమిచ్చారు. ‘వాళ్లు ఇబ్బంది పడితే మనకెందుకు సమస్య అని, ఇది వాళ్లు సృష్టించుకున్న పరిస్థితే కదా’ అని ఆయన వ్యాఖ్యానించారు.

# అసోంలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

(మొదటి తరువాయి)

భూపెన్ బోరా అస్సాం కాంగ్రెస్ లో అట్టడుగు స్థానం నుంచి ఎదిగిన ప్రముఖ హిందూ నేత. ఆయన ఆహ్వానం మేరకు ఈ సాయంత్రం ఆయనను కలవనున్నాను. బీజేపీలో ఆయన చేరితే అస్సాం, దేశ సేవలో మరింత బలం చేకూరుతుందని అన్నారు. అస్సాం కాంగ్రెస్ చీఫ్‌గా గౌరవ్ గొగోయ్ బాధ్యతలు తీసుకునే ముందు 2021-25 వరకు అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోరా పనిచేశారు. ప్రస్తుతం, అస్సాం కాంగ్రెస్‌లో గొగోయ్ ఆధిపత్య ధోరణి కారణంగానే బోరా రాజీనామా చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. బోరా తన రాజీనామా లేఖను కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపారు. 32 ఏళ్లగా పార్టీ కోసం పనిచేస్తున్నా, ఇప్పుడు విస్మరించారని, తనకు తగిన గౌరవం కల్పించలేదని ఆయన ఆరోపించారు. బోరా రాజీనామా ద్వారా కాంగ్రెస్‌లో సాధారణ వ్యక్తి అభివృద్ధి చెందలేదనే సందేశాన్ని పంపిందని, బోరాను బీజేపీలోకి స్వాగతిస్తున్నామని, బీజేపీలో చేరాలని నిర్ణయించుకుంటే ఆయనకు సురక్షిత స్థానం నుంచి ఎన్నికయ్యేలా చేస్తామని హిమంత చెప్పారు. సీఎం హిమంత తనను కలుస్తాననే వ్యాఖ్యలపై బోరా స్పందిస్తూ.. ఏ ముఖ్యమంత్రి అయినా తన ఇంటికి వస్తే అది తనకు గర్వకారణం అని బోరా అన్నారు. ఇదిలా ఉంటే, రాజీనామాపై పునరాలోచన చేయాలని గొగోయ్, ఎంపీ ప్రద్యుత్ బోర్డోలోయ్, దేబబ్రత సైకియాతో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు కోరారు.

# పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రణాళిక బద్ధంగా పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, వర్షాకాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.40 లక్షలతో కొనుగోలు చేసిన డ్యూయల్ డెస్క్‌లను విద్యార్థుల సంఖ్య ఆధారంగా కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని తెలిపారు. కేజీబీవీ కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేస్తామని, సింగరేణి ప్రభుత్వ గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**పెద్దపల్లి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 24 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పనితీరును పరిశీలించారు. కంటి శస్త్రచికిత్సలను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా నిర్వహించేందుకు ఈ యంత్రాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సదుపాయం ఏర్పాటు కావడం జిల్లాకు ప్రత్యేకమని కలెక్టర్ పేర్కొన్నారు.అదనంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న యూరాలజీ, లాప్రోస్కోపిక్ సర్జరీ, హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్, టిఫా స్కానింగ్, రూట్ కెనాల్ చికిత్స, నవజాత శిశు కేంద్రం, ఆర్థో సర్జరీ, ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ, టూడీ ఎకో, డయాలసిస్, కంటి ఫాకో సర్జరీ, టి హబ్ వంటి సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ సబిహా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పశువుల ఉచిత వైద్య శిబిరం




**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తిరుమలాపురం గ్రామంలో పశువుల ఉచిత గర్భకోశ చికిత్స వైద్య శిబిరాన్ని సర్పంచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి భాగంగా పాడి పశువుల పెంపకానికి తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నేటి దూడలు రేపటి పశువులుగా ఎదిగి రైతులకు ఆదాయం అందిస్తాయని, ఇలాంటి శిబిరాలు గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. వైద్య బృందానికి గ్రామ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదవ్, జిల్లా జెడి జ్ఞానశేఖర్, అచ్చంపేట ఇన్చార్జి మురళీధర్ రెడ్డి, వెల్టూరు పశువుల వైద్య అధికారి బుచ్చమ్మ, వెటర్నరీ ప్రవీణ్, గ్రామ సెక్రటరీ నాగేష్ నాయక్, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



















**కరీంనగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు కరీంనగర్, జగిత్యాల, పాలకుర్తి, గంగాధర మండలాల్లో ఘనంగా జరిగాయి. పాలకుర్తి బసంతనగర్‌లో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ గేటు వద్ద కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు కేసీఆర్ ఉద్యమ పోరాటాలను గుర్తుచేసి ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.కరీంనగర్ నగరంలో తెలంగాణ చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, పూల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు కేసీఆర్‌ను బంగారు తెలంగాణ రూపశిల్పిగా కొనియాడారు.గంగాధర మండలంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత హారం చేపట్టి కేసీఆర్ జన్మదినాన్ని గుర్తుచేశారు.కన్నాల గ్రామంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.కరీంనగర్ వనిత ఆసుపత్రిలో కేసీఆర్ అభిమాని సముద్రాల అనిల్ కుమార్ రక్తదానం చేసి గర్భిణీ ప్రాణాన్ని కాపాడారు. రక్తదానం చేయడం ద్వారా కేసీఆర్ జన్మదినాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు.మార్కెట్ రోడ్ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. నేతలు కేసీఆర్ సంక్షేమ పథకాలను కొనియాడుతూ ఆయన మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షించారు.

# సంతు సేవాలాల్ విగ్రహ స్థల పరిశీలన


**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**





**అమ్రాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం మద్దిమడుగు గ్రామంలో సంతు సేవాలాల్ విగ్రహం ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజ్, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వంశీకృష్ణ ఘనంగా సన్మానించారు. అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, “నల్లమలలో సంతు సేవాలాల్ విగ్రహం ఏర్పాటుతో మద్దిమడుగు అభివృద్ధి చెందుతుంది. ఇది ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారి ప్రాంతీయ ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని, టూరిజం అభివృద్ధి దిశగా ఈ విగ్రహం ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, కిషన్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్, గోపాల్ రెడ్డి, ఎడ్ల ఆనంద్, కోరే రేనయ్య, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య నైపుణ్యంతో గర్భిణీ ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ అమ్రీన్



**అమ్రాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట కేర్ హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్ డాక్టర్ అమ్రీన్ తన వైద్య నైపుణ్యంతో ఒక గర్భిణీ ప్రాణాన్ని కాపాడారు. 38 వారాల గర్భిణీ లక్ష్మి తీవ్రమైన పరిస్థితిలో ఆసుపత్రికి చేరగా, శిశువు దురదృష్టవశాత్తు మరణించింది. ప్లాసెంటల్ అబ్రప్షన్, తీవ్ర రక్తహీనత, ఎక్లాంప్సియా వంటి క్లిష్ట పరిస్థితుల్లో డాక్టర్ అమ్రీన్ తక్షణమే స్పందించి అత్యవసర శస్త్రచికిత్స చేపట్టారు. గర్భాశయం తొలగించకుండా ‘హేమాన్స్ సూచర్’ అనే అధునాతన పద్ధతిని ఉపయోగించి రక్తస్రావాన్ని అరికట్టారు. సుమారు 1.5 లీటర్ల రక్తనష్టం జరిగినప్పటికీ, సకాలంలో రక్తం ఎక్కించడం మరియు శస్త్రచికిత్సా నైపుణ్యం వల్ల తల్లి ప్రాణం నిలిచింది. ప్రస్తుతం ఆమె ఐసీయూలో నిలకడగా ఉన్నారు.ఈ ఘటనపై స్థానికులు, వైద్య వర్గాలు డాక్టర్ అమ్రీన్‌ను అభినందించారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**వెల్దండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని రాఘయిపల్లి బస్‌స్టేజి సమీపంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల వివరాల ప్రకారం, కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఊర వెంకటయ్య (50) పనుల నిమిత్తం వెల్దండకు వచ్చి తిరుగు ప్రయాణంలో రాఘయిపల్లి గేటు వద్ద బస్సు దిగారు. రహదారిపై నడుస్తుండగా వాహనం ఢీకొని ఆయన ప్రాణాలు కోల్పోయారు.మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లకిడి భాస్కర్ కొనసాగింపు



**పెద్దపల్లి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికలు జరిగే వరకు తానే కొనసాగుతానని లకిడి భాస్కర్ స్పష్టం చేశారు.ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, బార్ అసోసియేషన్‌లో పలు పదవులు నిర్వహించానని తెలిపారు. 2025--26 సంవత్సరానికి అధ్యక్షుడిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తనను కొంతమంది న్యాయవాదుల ప్రోద్బలంతో అక్రమంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు.ఈ నిర్ణయాన్ని తెలంగాణ బార్ కౌన్సిల్ కొట్టివేసిందని, అనంతరం భారత బార్ కౌన్సిల్ తాత్కాలికంగా నిలిపివేసిన తీర్పును తెలంగాణ హైకోర్టు రద్దు చేసి, తానే అధ్యక్షుడిగా కొనసాగాలని ఉత్తర్వులు జారీ చేసిందని భాస్కర్ వెల్లడించారు.హైకోర్టు తీర్పు తర్వాత కూడా తనపై అక్రమంగా వ్యవహరించినవారు జాగ్రత్తగా ఉండాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గౌరీశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి, దోనేటి కిష్టయ్య, వంగల రవీందర్, కోంద్ర నారాయణ, బుర్ల వంశీకృష్ణ, ఠాకూర్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా విక్రయ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కొత్తపల్లి మండలంలోని డిసిఎంఎస్ చింతకుంట, మల్కాపూర్ ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా, నిల్వల రిజిస్టర్, గోదాములోని నిల్వలను పరిశీలించారు.ఈ సందర్భంగా యూరియా కొనుగోలు కోసం వచ్చిన రైతులతో మాట్లాడి యాప్ పనితీరుపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు యాప్ ద్వారా బుకింగ్ సౌకర్యం సులభంగా ఉందని, క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా ఎరువులు పొందుతున్నామని తెలిపారు. ఫోన్ లేకున్నా డీలర్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసి వెంటనే యూరియా అందుతున్నదని సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, యూరియా బుకింగ్ యాప్ ద్వారా భూమి విస్తీర్ణాన్ని బట్టి కోటా నిర్ణయించబడుతుందని, దీనివల్ల అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. గతంలో ఎదురైన రద్దీ, గందరగోళం, ఒత్తిడి ఈ యాప్ ద్వారా తొలగిపోయిందని వివరించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్క్‌ఫెడ్ డిఎం గౌరీ నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకుడు రణధీర్, ఏఈఓ రాజేంద్రప్రసాద్, ఎంఏఓ సంతోష్ పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంతో భయందోళనలో ప్రజలు



**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్--తిప్పపూర్--అనంతగిరి గ్రామాల మధ్య పెద్దపులి సంచరిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు ఆవులు, ఒక లేగదూడను చంపినట్లు గ్రామస్తులు తెలిపారు.విషయం తెలుసుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గత 15 రోజులుగా ఈ పులి సూర్యాపేట నుండి ఇక్కడివరకు పలు మూగజీవులను వేటాడిందని అధికారులు తెలిపారు. దాడి జరిగిన ప్రాంతంలో కోతులు, ఇతర జంతువుల శబ్దాలు వినిపిస్తున్నందున పులి ఇంకా ఆ పరిసరాల్లోనే ఉందని భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. పులిని వీలైనంత త్వరగా పట్టుకుని ఆ ప్రాంతం నుండి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కడ్తాల్, ఫిబ్రవరి 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణను సాధించిన పోరాటయోధుడు తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గ72వ జన్మదిన వేడుకలు కడ్తాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది మండలంలోని 24 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు టపాకాయలు పేల్చి, బాణసంచా కాల్చి ప్రజలకు పండ్లు మరియు స్వీట్లు పంచిపెట్టి ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైసీపీ ఆనంద్, జోగు వీరయ్య, లయకలి ,సర్పంచులు సేవ్య నాయక్,బొప్పిడి గోపాల్, రామచంద్రనాయక్, శీను నాయక్, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, హరిచంద్ర నాయక్, నాయకులు చంద్రమౌళి,పొగాకు గోపాల్, కావ టి జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పొగాకు రాజు, క్యాతిక మహేష్, శ్రీనివాస్ పాండు నాయక్, కర్కల్పాడ్ యాదయ్య, ఎల్ల గౌడ్,, ఈదమయ్యా, ముత్యాలు, భూ నాథ్ రమణ, కృష్ణయ్య రమేష్, సిద్ది గారు , అశోక రమేష్, శివ, అంజి శ్రీకాంత్ లింగంపల్లి మహేష్ రాజు రామకృష్ణ శేఖర్ నవీన్ బుర్ర మల్లేష్ గిరి, శ్రీశైలం, రాజా, క్యామ వెంకటేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట టూరిస్ట్ ప్లాజాలో చిన్న పార్టీల నేతల సమావేశం

## తెలంగాణ రాజకీయాలపై విస్తృత చర్చ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై పలు చిన్న రాజకీయ పార్టీల నాయకులు ఒక వేదికపైకి వచ్చి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం టూరిస్ట్ ప్లాజాలో జరిగింది. ప్రజల సమస్యలు, పాలనలో మార్పుల అవసరం, ప్రత్యామ్నాయ రాజకీయాల రూపకల్పన వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీకి చెందిన సదానంద రెడ్డి, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు కే.బి. శ్రీధర్, జై స్వరాజ్ పార్టీ నేత కే.ఎస్.ఆర్. గౌడ, రాజ్యాధికార పార్టీకి చెందిన వి.జి.ఆర్. నారగోని, ప్రజా ఏకతా పార్టీ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, ఆబాద్ పార్టీ నాయకుడు హసన్



షేక్, ఆర్‌సీపీఐ నేత బసవయ్య, న్యూ ఇండియా పార్టీకి చెందిన మదరబోయిన నర్సయ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీపీఐ (ఎం.ఎల్) నాయకుడు భూతం వీరయ్య ఆన్‌లైన్ ద్వారా సమావేశానికి హాజరై తన అభిప్రాయాలను వెల్లడించారు.రాష్ట్రంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు సమస్యలు, సామాన్య ప్రజల జీవన భారం వంటి అంశాలు చర్చలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని నాయకులు అభిప్రాయపడ్డారు. చిన్న పార్టీల మధ్య ఐక్యత పెంపొందితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం, ప్రజల హక్కులను కాపాడడం కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. భవిష్యత్‌లో ఇలాంటి చర్చలను మరింత విస్తరించి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తమైంది.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఎలిగేడు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తాన్‌పూర్ గ్రామంలో తెలంగాణ జాతిపిత, ఉద్యమ సారధి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అర్చనలు, అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా సేవలందించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.తరువాత బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, సర్పంచ్ బాపయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, శ్రీనివాసులు, సంజీవరావు, ఉపసర్పంచ్ రమేష్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కొత్తి రెడ్డి శాంతి రెడ్డి, కవ్వంపల్లి నారాయణ, బాసంపల్లి వినోద్, బోయిని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణను ఘనంగా సన్మానించిన ఎలిగేడు కాంగ్రెస్ నాయకులు



**ఎలిగేడు, ఫిబ్రవరి 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నూతనంగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన బిరుదు కృష్ణను ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు బిరుదు రాజమల్లు కుమారుడు బిరుదు కృష్ణ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బిరుదు రాజమల్లు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి లాంటి నాయకుడని, ఆయన కుమారుడు చైర్మన్‌గా ఎన్నికవ్వడం కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించిందని అన్నారు. దీనికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, లాలపల్లె సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ జిల్లా మాజీ డైరెక్టర్ కల్లేపల్లి జానీ, వాల్మీకి బోయ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్, మాజీ సర్పంచులు కొండ తిరుపతి గౌడ్, చిగురుల క్రాంతి కుమార్, బాసంపల్లి కొండయ్య, మాజీ ఉపసర్పంచ్ రాజు, పెద్ది కుమార్, కట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మెన్ ను సన్మానించిన బాలాజీ సింగ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ గా నియమితులైన పత్యనాయక్ ను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కృష్ణ నాయక్,రామకృష్ణ, రాజేందర్ నాయక్, డాక్టర్ చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వంగూరు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు వంగూరు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వంగూరు మాజీ సర్పంచ్ వి. గణేష్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వంగూరు మాజీ సర్పంచ్ లావణ్య ఎల్లగౌడ్, ఉపసర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు మురళి, సుమన్, శివకుమార్, మండల నాయకులు జంగయ్య, పుల్లయ్య, ఆంజనేయులు, లక్ష్మయ్య, స్వామి, దామోదర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి అభివృద్ధికి కలిసికట్టుగా ముందడుగు



**వనపర్తి ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్సప్రెస్ ):**
మంగళవారం వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఎస్ ఎన్ ఎల్ మాధవి రమేష్ను జర్నలిస్ట్ నాయకులు గంగవరం రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనపర్తి పట్టణ అభివృద్ధి ఇక వేగం పుంజుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. గత కొంతకాలంగా మందగించిన పురపాలన కార్యక్రమాలకు నూతన దిశ, దృఢ సంకల్పం అవసరమని పేర్కొన్నారు. పారిశుధ్యం, తాగునీరు, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక అంశాల్లో తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ వనపర్తిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అభివృద్ధి లక్ష్యాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రజా ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పనిచేద్దామని తెలిపారు.

## కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

**– రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్**



**కడ్తాల్, ఫిబ్రవరి 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
తెలంగాణ సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్లూరి రమేష్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, గ్రామస్తులు కేకు ను కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు బర్త్డే విషెస్ తెలిపారు. సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాలన యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.. కేసీఆర్ చూపిన బాటలో గ్రామ సీమలను అభివృద్ధి చేసుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యుడు హనుమంతు నాయక్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ కస్న నాయక్, మాజీ ఎంపీటీసీలు రంగయ్య, వసంత, బీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, పవన్ కుమార్, రవి కుమార్, యాదయ్య, నర్సింహా, శేఖర్, చిన్న, నరేష్, ముబీన్, సాయికుమార్, వేణు, వెంకటేష్, శీను, తదితరులున్నారు.

# కురవి లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కురవి ఫిబ్రవరి 17( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఉద్యమ నాయకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో కేసీఆర్ గోత్రనామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం వెలుపల కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం నిండు నూరేళ్లు కేసీఆర్ జీవించాలని పలువురు ఆకాంక్షించారు. కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.... కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి సర్పంచ్ బాదావత్ లక్ష్మీరాజు నాయక్, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు, మండల కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, గ్రామ అధ్యక్షుడు కొణతం విజయ్, సంగెం భరత్, చిన్నం భాస్కర్, దడిగల రవి, మేక నాగిరెడ్డి, ఐలి నరహరి, బోడ శ్రీను, గుగులోత్ నెహ్రూ, జీవన్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లఘు చిత్రాల పోటీలు




**మహబూబాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు లఘు చిత్రాల నిర్మాణం, రీల్స్ తయారీపై పోటీలు నిర్వహిస్తున్నారు.బయ్యారం మండలం నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు జరిగింది. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.పోటీలో విజేతలకు రూ.10 వేల నగదు, రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ.5 వేల బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవ సంస్థను సంప్రదించవచ్చు.

## గిరిజనుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన మున్సిపల్ చైర్మెన్

**- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజేందర్ నాయక్**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గిరిజనుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టి మున్సిపల్ ఛైర్మెన్ అవ్వడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజేందర్ నాయక్ అన్నారు.మంగళవారం **ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..**
ఎన్నో అవకాశాలు కల్పించినటువంటి కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని మరియు కార్యకర్తలను మోసం చేసి బీజేపీ,కాంగ్రెస్ పార్టీలో చేరి మా కార్యకర్తలు, మా గిరిజన జాతి ఆత్మగౌరవాన్ని కేవలం మున్సిపల్ ఛైర్మన్ పదవికోసం మరియు నీ స్వలాభం కోసం తాకట్టు పెట్టిన్నావని, గిరిజన జాతి బిడ్డలు నిన్ను ఎప్పటికీ క్షమించరని గిరిజన జాతి బిడ్డలమైన మేమే నీకు రాజకీయ సమాధి చేస్తామని , కల్వకుర్తి నియోజకవర్గంలో ఎంతో మంది ఎస్ సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ నిరుపేదలకు నిరంతరం సేవా కార్యక్రమాలు చేసే ఉప్పల వెంకటేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని, తస్మాత్ జాగ్రత్త నీకు దమ్ము,ధైర్యముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలవాలని ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి ,బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజేందర్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ గారికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచి ల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, సర్పంచిలు దేవుల నాయక్, కృష్ణా నాయక్, మాజీ సర్పంచి ఈశ్వర్ నాయక్, విఠా యపల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు శంకర్ నాయక్, కిషోర్ నాయక్, రమేష్ నాయక్,శ్రీరాం నాయక్,వినోద్,పవన్, భీమ్లాల్ నాయక్, జాన్య నాయక్, అగ్గిరం నాయక్ , నరేష్, దశరథం, మొత్య, రాజు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోలేపల్లి, కొత్తకుంట తండా గ్రామాల రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రిసోర్స్ అధికారి వరికుప్పల శైలజ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల భూసారం పెరుగుతుందని, పంట దిగుబడులు అధికమవుతాయని వివరించారు. రైతులు రసాయన ఎరువులపై ఆధారపడకుండా ప్రకృతి పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు సాధ్యమవుతాయని తెలిపారు.కార్యక్రమంలో ఏఈవో ప్రభావతి, రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పొందారు.

## కురవి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



**కురవి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో కురవి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి. వహీద్ మంగళవారం విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల శ్రీధర్, వెంపటి విజయ్ రాజ్, శ్యామలాదేవి, విజయలక్ష్మి, దైద వెంకటేశ్వర్లు, బొందిలి వెంకన్న, గుండోజు నరసింహ చారి, బొంగాని మల్లికార్జునరావు, పద్మలత, రత్నమాల, బండి రవీందర్, బేతమల్ల ప్రేమ్ సాగర్, తాళ్లపల్లి యాకమ్మ, భూక్య బాలాజీ, రాగం వీరభద్రం, కళావతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలి

**-- దేశిరామ్ నాయక్**



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కేంద్రంలోని నాయకుల ఆశయం పాఠశాలలో ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్లు, హాస్టల్ సంక్షేమ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ మాట్లాడుతూ పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.హాస్టల్ సంక్షేమ అధికారులు విద్యార్థులకు భోజనాలు తప్పకుండా అందించాలని ఏటిడిఓలు ఆదేశించారు.సమావేశంలో ఏటిడిఓలు భాస్కర్, ఉపేందర్, ఏసిఎంఓ రాములు, డిప్యూటీ ఏఓ సారయ్య, జిసిడిఓ విజయ, ఎస్ఓ కొమ్మలు, డిఆర్పి శ్రీకాంత్, అకౌంటెంట్ సుహాసిని, హెడ్‌మాస్టర్లు, హాస్టల్ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నిర్వహణలో ఉన్న ఆసుపత్రికి షోకాజ్ నోటీసు



**గార్లా, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ జిల్లా గార్లా మండలంలోని శ్రీరామ్ ఆసుపత్రిపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రవి రాథోడ్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ జరిగింది.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం తప్పనిసరి నమోదు లేకుండా ఆసుపత్రి నిర్వహణలో ఉన్నట్లు గుర్తించారు. చట్టబద్ధమైన ప్రమాణాలు పాటించకుండా వైద్య సేవలు అందించడం ప్రజల ఆరోగ్య భద్రతకు హానికరమని డా. రాథోడ్ తెలిపారు.ఈ నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసి, నిర్దిష్ట గడువులో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్లు, డయాగ్నస్టిక్ కేంద్రాలు తప్పనిసరిగా నమోదు చేసుకుని నిబంధనలు పాటించాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు దక్కని చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలు

**-- గడ్డం విజయ్ ఆవేదన**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గంలో బహుజన్ ముక్తి పార్టీ, సోషలిస్టు కూటమి, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో దళితులకు చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలు కేటాయించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ దళిత నాయకత్వాన్ని నిర్లక్ష్యం చేస్తూ, ఎస్సీ--ఎస్టీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా బిసి, మైనారిటీలకు మాత్రమే స్థానాలు కేటాయించడం వివక్షత అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎక్కడా ఎస్సీ--ఎస్టీలకు వైస్ చైర్మన్ స్థానాలు ఇవ్వలేదని, ఇదే కొనసాగితే దళితులు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశముందని హెచ్చరించారు.వచ్చే ఎన్నికల్లో జెడ్పీ చైర్మన్, ఎంపిపి, సహకార సంస్థల చైర్మన్ స్థానాలను ఎస్సీ--ఎస్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సోషలిస్టు కూటమి రాష్ట్ర కార్యదర్శి జిలకర బాలస్వామి, దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎత్తపు చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాప్ లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయాలని వినతిపత్రం



**వెల్దండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు తహసిల్దార్ కార్తిక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల వద్ద చిన్న ఫోన్లలో యూరియా యాప్ లేకపోవడంతో వారికి ఎరువు బస్తాలు అందడం కష్టమవుతోందని, యాప్ ద్వారా బుక్ చేస్తుండగానే క్షణాల్లో అయిపోతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, బిఆర్ఎస్ యువ నాయకులు పోలే అశోక్, హనుమంతు నాయక్, ఉపసర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు గోపిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ వార్డు సభ్యులు జంగిలి ప్రసాద్, బాల్ జంగయ్య, చెదురుపల్లి సర్పంచ్ ధన్సింగ్ నాయక్, తుంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**వెల్దండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాబోయే రోజుల్లో ఇలాంటి జన్మదిన వేడుకలు మరింత ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, గోవర్ధన్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు విజయ్ గౌడ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కానుగుల జోగయ్య, చంద్రమోహన్ రెడ్డి, శేఖర్, నాగులు నాయక్, పోతేపల్లి సర్పంచ్ కొండల్ యాదవ్, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్, జ్యోతి, యువ నాయకులు జంగిలి ఆనంద్, రవి, నరసింహ, శ్రీను, అంజి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల భద్రతకు విస్తృత చర్యలు తీసుకోవాలి

**-- అండేకార్ యాదిలాల్**




**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ, న్యాయవాదులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వారి భద్రత కోసం విస్తృత చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం న్యాయవాదుల భద్రతను ఎప్పటికప్పుడు పరిశీలించి, రక్షణ చట్టాన్ని రూపొందించి పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

**-- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నల్గొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే ఆయన మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రకాశం బజార్, లతీఫ్ షాప్ గుట్ట ప్రాంతాలను పరిశీలించారు. ప్రతిరోజూ వేలాది మంది వచ్చే ప్రకాశం బజార్‌లో రహదారులు లేకపోవడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఫుట్‌పాత్‌లపై ఉన్న చిన్న వ్యాపారాలను పాత కలెక్టరేట్ స్థలానికి తరలించి, వారికి ప్రత్యామ్నాయ స్థలం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నగరంలో సుందరీకరణ పనులు, భూగర్భ విద్యుత్ వ్యవస్థ, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి నల్గొండను పరిశుభ్రంగా, విశాలమైన రహదారులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డీఎస్పీ శివరాం రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ నాయకులు గోలి జగాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో దక్షత చూపాలి: కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ,ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరవేసేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 54 మంది గ్రూప్-1 అధికారులు జిల్లాకు చేరుకోగా, వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా భౌగోళిక, సామాజిక పరిస్థితులపై వారికి అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలని సూచించారు.

## జూపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చారకొండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చారకొండ మండలంలోని జూపల్లి గ్రామంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ కమిటీ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేసాయని, ఆయన ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ అనూష జగపతి, ఉపసర్పంచ్ రియాజ్, యువసేన అధ్యక్షుడు ఎం.డి. సిరాజ్, మైనదిన్, బిక్షపతి, షబ్బీర్, సత్యం యాదవ్, రామస్వామి, నజీర్, డీ. శ్రీను, శివరాజు, ఇమ్రాన్, శేఖర్, విజయ్, గౌస్, శ్రీను, రాకేష్, లింగమయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆరో వార్డ్ కౌన్సిలర్ రాజు నాయక్‌కు ఘన సన్మానం



**షాద్నగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్నగర్ మున్సిపాలిటీ ఆరో వార్డులో ఇటీవల ఎన్నికైన కొత్త కౌన్సిలర్ డి. రాజు నాయక్‌కు సామాజికవేత్త నీల రవీందర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడుతూ, రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆరో వార్డు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కాలనీవాసులు మధుసూదన్, బాలరాజ్, బిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి గ్రామంలో అధికారుల పర్యటన



**దేవరకొండ ఫిబ్రవరి 17. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ మండలం, మైనంపల్లి గ్రామంలో ఇటీవల గ్రూప్ 1 అధికారులుగా ఎంపికైన శ్రేయ. మున్సిపల్ కమిషనర్ సంగీత డిఎస్పీ సాయి తేజ డిఎస్పీ వెంకటరమణ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలయథ్ అలీ డిప్యూటీ కలెక్టర్ గార్లు రెండు రోజుల క్షేత్ర స్థాయి పర్యటనకు మైనంపల్లి వచ్చారు వీరికి స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో పాఠశాలను, అంగన్వాడీ కేంద్రం,రేషన్ షాప్, పల్లె దవాఖాన లను ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి,ఎంపీఓ సాగర్ ఉప సర్పంచ్ లాలూ,పంచాయతీ కార్యదర్శి అంబెడ్కర్ ,వార్డు సభ్యులు నాగరాజు,కిషన్, సంతోష వెంకట్, దాసు నాయక్.వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు మిర్యాలగూడలో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన కృషి చరిత్రాత్మకమని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దిక్సూచిగా నిలిచాయని అన్నారు. శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో 50 మంది యువకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రానికే కాకుండా దేశానికీ ఆదర్శమని, తెలంగాణ మాదిరి దేశం కూడా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వమే దిక్సూచిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# శివాజీ విగ్రహ స్థలానికి వినతి




**గన్నేరువరం, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యువతకు స్ఫూర్తి పోరాటయోధుడు చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థల అనుమతి ఇవ్వాలని వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్ కోరారు.గన్నేరువరం మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం పక్కన శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రజలు, యువజనుల సమక్షంలో వినతి పత్రాన్ని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా గూడూరి సురేష్ మాట్లాడుతూ, యువతకు శివాజీ పోరాట స్ఫూర్తి అవసరం. ఆయన విగ్రహం ఏర్పాటు ద్వారా గ్రామంలో జాతీయతా భావం, ధైర్యం పెంపొందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు తాటికొండ తిరుపతి, కొండా అన్వేష్, కందాల నవీన్, గుండా నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, కేసీఆర్ జన్మదిన వేడుకను ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.
బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ అధ్వర్యంలో తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకను మంగళవారం రోజు బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచాలు పేల్చి, కేకు కటింగ్ చేసి, కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు.

**నూతన కౌన్సిలర్లకు సన్మానం**

బీఆర్ఎస్ పార్టీ నుంచి నూతన కౌన్సిలర్లుగా




నియమితులైన దుడ్డు ఆంజనేయులు యాదవ్, ఎనుమల రమేష్, నాగిళ్ళ జగన్, అనూష శ్రీశైలం, ఎంగలి భాగ్యమ్మ రఘు లకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచి శ్రీను నాయక్, మాజీ సర్పంచి ఈశ్వర్ నాయక్, మాజీ కౌన్సిలర్ కమటం వెంకటయ్య, కౌన్సిలర్లు భాగ్యమ్మ, ఆంజనేయులు యాదవ్, రమేష్, నాగిళ్ల జగన్, అనూష బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, సైదులు గౌడ్, కోట శీను, బాలస్వామి, శంకర్, జంగయ్య, కొమ్ము ప్రసాద్, శివకుమార్ ,యాదయ్య, గోపి ,మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ క్లినిక్ పై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన నేనావత్ పత్య నాయక్ కు చెందిన క్లినిక్,మెడికల్ షాప్,ఆప్టికల్ పై జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల దాడిని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన క్లినిక్, మెడికల్ షాప్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గిరిజనులపై దాడి,ఇండ్ల పై, హాస్పిటల్ పై, దాడి చేయడం సరైన పద్ధతి కాదని, రాజకీయాలు రాజకీయంగానే ఎదుర్కోవాలి కానీ, వ్యక్తి గత జీవితం మాట్లాడితే రానున్న రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించడం జరిగింది. ఆర్ఎస్ ప్రవీణ్ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న సమయంలో దళిత సమాజం కోసమే పని చేస్తానన్న ప్రవీణ్



కుమార్ , కేసీఆర్ మోచేతి నీళ్లు తాగుతూ, గిరిజనుల పై దాడిని ప్రే రేపించడం ఎంతవరకు సమంజసమని, గిరిజనులు తిరగబడితే కల్వకుర్తి నియోజకవర్గంలో ఎక్కడ మీరు తిరగలేరని, గిరిజనుల నుండి వినిపిస్తున్న మాటలు రానున్న రోజుల్లో తండాలో తిరగకుండా అడుగున ఉప్పల వెంకటేష్ ని,ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని అడ్డుకుంటామని గిరిజన నాయకులు హెచ్చరించడం జరిగింది. ఉప్పల వెంకటేష్ కు రానున్న రోజుల్లో గుణపాఠం చెప్పడం ఖాయమని, దొంగ బియ్యం అమ్మిన ఉప్పల వెంకటేష్ పై 19 కేసులు ఉన్నాయని, ప్రజలు ఒక్కసారిగా తెలుసుకోవాలని ఆయన గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్,రాగ్య నాయక్,శ్రీను నాయక్,మల్లేష్ నాయక్,విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లంపల్లి గ్రామంలో దొరికిన చెట్లు -- రైతు ఆవేదన



**హుస్నాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో వస్తాదుల విజయ్ భూమిలో కనబడకుండా పోయిన చెట్లు గుట్టలో దొరికాయి. ఈ ఘటన వెనుక భూ అక్రమాలు ఉన్నాయనే అనుమానం వ్యక్తమవుతోంది.రైతు చెట్లను చూసి తీవ్ర ఆవేదన చెందుతూ, తన కష్టానికి గుండె తరుక్కుపోతుందని వేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో కరెంటు స్తంభాల సమస్యలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ఈ విషయాన్ని గమనించి, రైతు బాధను తీర్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో క్విజ్ పోటీలు




**బెజ్జంకి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జడ్.పి.హెచ్.ఎస్ వడ్లూరు--బేగంపేట కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు.వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై చురుకుగా పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు జె. గోపికృష్ణ వ్యవహరించారు. ఉపాధ్యాయులు పుల్లూరి ప్రభాకర్, ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్లు, బేగంపేట సర్పంచ్ ఏల విజయ, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, కల్లపల్లి వార్డ్ మెంబర్ ఒగ్గు కనకయ్య, ఉన్నత పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించి విజేతలకు అందజేశారు.

# పాలన పై వార్డు సభ్యులకు అవగాహన సదస్సు

**-ఎంపీడీవో కుసుమ మాధురి**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపీడీవో కుసుమ మాధురి ప్రారంభించగా, ఎంపీవో, సూపరింటెండె ట్ లు, వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అమలు, అభివృద్ధి పనుల్లో వార్డు సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ పత్య నాయక్‌కు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ సన్మానం



**ఆమనగల్లు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నూతనంగా నియమించబడిన ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్‌ను మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.పట్టణ అభివృద్ధికి కృషి చేసి ప్రజల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరుదైన గౌరవం అందుకున్న మోదిగంపల్లి సురేష్



**కరీంనగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు మోదిగంపల్లి సురేష్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రకటించింది. డెవలప్మెంట్ ఆఫ్ పీజోఎలక్ట్రిక్ అండ్ ఫెర్రోఎలక్ట్రిక్ మెటీరియల్స్ ఫర్ సెన్సార్ అప్లికేషన్స్ అనే అంశంపై ఆయన పరిశోధనను విశ్వవిద్యాలయం పరిశీలించి డాక్టరేట్ పట్టా మంజూరు చేసింది. డాక్టర్ . సాధన పర్యవేక్షణలో ఈ పరిశోధన కొనసాగింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన సురేష్, ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొని విద్యాభ్యాసం పూర్తి చేసి, అధ్యాపక వృత్తిని చేపట్టి కుటుంబ పోషణతో పాటు ఉన్నత విద్యలో ముందుకు సాగారు. నేడు పీహెచ్డీ పట్టా అందుకోవడంతో కుటుంబ సభ్యులు, సహచరులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యుల సహకారం అవసరం

**- ఎంపీడీఓ శశికళ**





**పాలకుర్తి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అధికారులకు, సర్పంచులకు వార్డు సభ్యులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎంపీడీఓ శశికళ సూచించారు. పాలకుర్తి మండలంలోని 16 గ్రామ పంచాయతీల 155 వార్డు సభ్యులకు రైతు వేదికలో జనరల్ ఓరియెంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ శిక్షణ తరగతుల్లో వార్డు సభ్యులకు పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ, వార్డు సభ్యులు గ్రామ పరిపాలనలో మార్గదర్శకులుగా నిలవాలి. ఏకపక్ష నిర్ణయాలతో పనులకు ఆటంకం కలిగించకూడదు. అభివృద్ధి కార్యక్రమాల్లో సమన్వయం అవసరం" అని అన్నారు. ఈనెల 21 వరకు శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని వార్డు సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యూ. సుదర్శన్, టీఓటీలు కోడిజుట్టు సుభాష్, యం. సందీప్, ఎస్. వెంకటేశం, పి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల ప్రారంభించిన సొల్లు అజయ్




**గన్నేరువరం, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం పేదల పక్షాన వరమని అన్నారు. ఉపాధి కూలీలు జాగ్రత్తగా పని చేసుకుని జీవనాన్ని సాగించాలని, లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ఉపాధి పనులను పంచాయతీ తీర్మానం చేసుకుని అమలు చేస్తూ, కూలీలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందని, త్వరలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు అందరూ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు



**కరీంనగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కోలగాని శ్రీనివాస్ మరియు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన యాదగిరి సునీల్‌రావును టీఎన్జీవో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూలబుకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. అదనంగా టీఎన్జీవో సంఘం 2026 డైరీని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్‌రావు, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, రూరల్ అధ్యక్షుడు కోడూరి వాస్తావిక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, నాయకులు శ్రీనివాస్, అశోక్, ముత్తయ్య, మల్క రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హైటెన్షన్ వైర్లకు డ్రోన్ తాకి విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పాలకుర్తి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బసంతనగర్‌లో మంగళవారం ఒక రైతు తన పొలంలో డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేస్తుండగా, అది 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ వైర్లను తాకింది. దీంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఏఈ మానాల ప్రసాద్ విద్యుత్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని డ్రోన్‌ను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ, డ్రోన్‌ల వినియోగం సాంకేతిక అభివృద్ధి సూచకం. అయితే విద్యుత్ లైన్ల సమీపంలో డ్రోన్ లేదా ఇతర పరికరాలను ఉపయోగించడం ప్రమాదకరం. లైన్ బ్రేక్‌డౌన్, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి అని హెచ్చరించారు. రైతులు డ్రోన్ వినియోగించే సమయంలో విద్యుత్ లైన్ల దూరాన్ని ముందుగా గమనించాలని, అనుభవజ్ఞులైన ఆపరేటర్లతో పని చేయాలని సూచించారు. విద్యుత్ లైన్ సమీపంలో పిచికారి చేయాల్సి వస్తే ముందుగా స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ కె. హైమావతి**




**సిద్దిపేట, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జూమ్ సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని, ఈ సంవత్సరం జిల్లాలో 20,041 మంది విద్యార్థులు 42 పరీక్ష కేంద్రాల్లో హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. అందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 9,946 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 10,095 మంది ఉన్నారని వివరించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు రూరల్ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు పనిచేయాలని, గదుల్లో సరిపడా వెలుతురు, విద్యుత్ సరఫరా ఉండాలని విద్యుత్ శాఖను సూచించారు. ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఒక ఏఎన్ఎంను విధుల్లో ఉంచాలని, ఇన్విజిలేటర్ల కొరత రాకుండా ఉపాధ్యాయులను కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ భద్రతా చర్యలు చేపట్టి, పేపర్ల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ తప్పనిసరిగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా విజయం

**యాదగిరి సునీల్‌రావు**



**కరీంనగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరపాలక సంస్థలో అత్యధిక స్థానాలను గెలిపించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టిన నగర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు. గోదాంగడ్డ ఎస్‌బిఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ విజయానికి కారణమైన నాయకులు, పార్టీ అధిష్టానం, రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా నాయకులు, అలాగే కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతన మేయర్‌గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల శ్రేయస్సు కోసం మంచి కార్యక్రమాలు చేపడతామని, నగరపాలక సంస్థను ఆదర్శవంతమైన కార్పొరేషన్‌గా మార్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. బీజేపి 30 స్థానాలు గెలిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు ప్రజలు అసహించుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును వక్రీకరించే ప్రయత్నం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలు ఫలించవని, ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టమని పేర్కొన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శిస్తూ, ప్రజలతో సంబంధం లేని నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి, ప్రజలతో మమేకమై రాజకీయాలు చేస్తున్నామని, నిజాయితీతో వ్యవహరిస్తున్నామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ గెలుపును ప్రజలు ఆదరించిన తీరును జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. బండి సంజయ్ నేతృత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థను మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని సునీల్‌రావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపి పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఏఐతో ఉద్యోగాలు పోవు

## యువతకు మోదీ భరోసా



**న్యూఢిల్లీ–ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉన్న ఉద్యోగాలను కృత్రిమ మేధ (ఏఐ) తొలగించదని, అది కొత్త అవకాశాలను సృష్టిస్తుందని యువతకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మోదీ మాట్లాడుతూ 'ఏఐ మానవ పనిని తొలగించదు. కానీ దానిని మారుస్తుంది. ప్రభుత్వం నైపుణ్యం, పునరుజ్జీవన కార్యక్రమాలపై నిధులను కురిపిస్తున్నది. యువ నిపుణులు మనుగడ సాధించడానికి మాత్రమే కాకుండా ఏఐ ఆధారిత ప్రపంచంలో నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని నిర్ధారిస్తుంది'అని పేర్కొన్నారు. ఏఐ తమకు అపకారం చేస్తుందని భయపడటానికి బదులుగా ఆ సమస్యను పరిష్కరించానికి యువ త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# అక్రమ కేసులకు నిరసనగా జాతీయ రహదారిపై ధర్నా





**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ కౌన్సిలర్లు గెలిచినప్పటికీ, కాంగ్రెస్ పార్టీతో బీజేపీ చీకటి ఒప్పందం కుదుర్చుకొని చైర్మన్ పదవి పొందడాన్ని వ్యతిరేకిస్తూ కల్వకుర్తి పట్టణంలో జాతీయ రహదారిపై ధర్నా జరిగింది. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, ఆర్య వైశ్య సంఘం నాయకులు, బీఆర్ఎస్ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు దారమోని గణేష్ మాట్లాడుతూ, ఆమనగల్ మున్సిపాలిటీలో 15 వార్డులలో 8 వార్డులు బీఆర్ఎస్ గెలిచినా, కాంగ్రెస్ పార్టీ ఒకే సీటుతో బీజేపీతో చేతులు కలిపి చైర్మన్ పదవి పొందడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనని విమర్శించారు. రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్‌పై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేసులు ఉపసంహరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**అచ్చంపేట, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోకల మనోహర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని, రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో నిలిపారని అన్నారు. అభివృద్ధి అంటేనే కేసీఆర్ అని, ఆయన పాలన ప్రజలకు అద్భుతమైన సేవలు అందించిందని కొనియాడారు. కొంతమంది నాయకులు కేసీఆర్ పేరు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నా, ఆయన తెలంగాణకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమినోద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, సింగిల్ విండో చైర్మన్ మందా రాజిరెడ్డి, కౌన్సిలర్లు మను పటేల్, రమేష్‌రావు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రహమత్, నరేష్ యాదవ్, ఖలీల్ ఖాన్, రాజేష్ యాదవ్, శ్రీకాంత్, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కె.శ్రీధర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నూతనంగా ఎన్నికైన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ (డి.సి.హెచ్.ఎస్) డాక్టర్ కె. శ్రీధర్. ఈ సందర్భంగా ఆయనతో పాటు డాక్టర్ రవీందర్, చిన్నపిల్లల వైద్యుడు, సామంత్ సీనియర్ అసిస్టెంట్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అమెరికా-ఇరాన్ అణు చర్చలు ప్రారంభం

## జెనీవా ఒమానీ మ్యూజియంలో భేటీ




**జెనీవా –ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్ రాజధాని జెనీవాలో రెండో విడత అణు చర్చలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నగరంలోని ఒమానీ మ్యూజియంలో ఈ చర్చలు జరుగుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే దిశగా చర్చలు సాగుతున్నాయి. ఇరాన్ ఒప్పందాన్ని కోరుకుంటోందని ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విలేకరులకు చెప్పారు. తమ అణు కార్యక్రమంపై అమెరికా వైఖరి వాస్తవాలకు దగ్గరగా ఉన్నదని ఇరాన్ విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. ఒమన్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఈ చర్చలు తమ అణు కార్యక్రమం పైన, అమెరికా విధించిన ఆంక్షల ఎత్తివేత పైన దృష్టి సారిస్తాయని తెలిపింది. ఇరాన్ క్షిపణి అభివృద్ధి కార్యక్రమంపై కూడా చర్చించాల్సి ఉన్నదని అమెరికా గతంలో తెలిపింది.

**దాని కంటే మా ఆయుధమే శక్తివంతం : ఖమేనీ**

ఇరాన్‌తో జరుగుతున్న చర్చలు చాలా ముఖ్యమైనవని ట్రంప్ తెలిపారు. వీటిలో తాను పరోక్షంగా భాగస్వామిని అవుతానని చెప్పారు. అణు కార్యక్రమంపై కఠిన వైఖరితో ఉంటే ఏం జరుగుతుందో ఇరాన్‌కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. కాగా సైనిక చర్యపై ట్రంప్ బెదిరింపులను ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ మంగళవారం ప్రస్తావిస్తూ 'అమెరికా మోహరించిన యుద్ధ విమాన వాహక నౌక కంటే మేము సముద్ర గర్భంలోకి పంపే ఆయుధమే శక్తివంతమైనది' అని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో అమెరికా సైన్యం శక్తివంతమైనదని ట్రంప్ చెబుతున్నారని, అయితే అలాంటి శక్తివంతమైన సైన్యానికి కొన్నిసార్లు కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతాయని చురకలు అంటించారు. అమెరికా–ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చల ఫలితాన్ని ట్రంప్ ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. అలా చేయడం తప్పని, మూర్ఖత్వమని ఖమేనీ విమర్శించారు.

# మొహాలీ స్కూళ్లు, ఫోర్టిస్ ఆస్పత్రికి బాంబు బెదిరింపులు



**చండీఘడ్: ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న కొన్ని స్కూళ్లు, ఆస్పత్రులకు బాంబు బెదిరింపు(దీశీఎఎ ంష్ట్రతీమ్లం) మెయిల్స్ వచ్చాయి. ఫోర్టిస్ ఆస్పత్రికి కూడా బెదిరింపు వచ్చినట్లు తెలిసింది. దీంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఫోర్టిస్ ఆస్పత్రిలో ప్రస్తుతం అత్యవసర విభాగం మాత్రమే పనిచేస్తున్నట్లు అధికారులు చెప్పారు. నగరంలోని అన్ని స్కూళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఫోర్టిస్ ఆస్పత్రిలో సీఎం భగవంత్ మాన్ సోమవారం చికిత్స కోసం చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ భద్రతను పెంచారు. హెల్త్ ఫెసిలిటీ నుంచి డిశ్చార్జ్ అయిన కొన్ని గంటల్లోనే మళ్లీ ఆయన ఆస్పత్రిలో చేరారు. బుధవారం మొహాలీలోని 16 స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో స్కూళ్ల నుంచి విద్యార్థుల్ని తరలించారు. అయితే ఎటువంటి అనుమానాస్పద పేలుడు పదార్థాలు లభించలేదు. ఇటీవల చండీఘడ్, అమృత్‌సర్, జలంధర్, పాటియాలా, హర్యానా స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చాయి. అవన్నీ నకిలీ బెదిరింపులు అని నిర్ధారించారు. ఖలిస్తాన్ నేషనల్ ఆర్మీ పేరుతో బాంబు బెదిరింపులు వచ్చాయి.

# పరువు నష్టం కేసులో రాహుల్ కి ఊరట




**బెంగళూరు : ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి కర్ణాటక హైకోర్టు ఉపశమనం కలిగించింది. బిజెపి వేసిన పరువు నష్టం కేసులో మంగళవారం కర్ణాటక హైకోర్టు క్రిమినల్ చర్యల్ని కొట్టేసింది. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో అప్పటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రధాన స్రవంతి వార్తాపత్రికల్లో అపకీర్తిపాల్జేసే ప్రకటనలు జారీ చేశారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. కర్ణాటక బిజెపి జూన్ 2023లో మెజిస్ట్రేట్ కోర్టులో వేసిన ఈ పరువు నష్టం కేసులో రాహుల్ 4వ నిందితుడిగా ఉన్నారు. అయితే ఈ కేసులో వాదనలు విన్న కర్ణాటక హైకోర్టు ఈ కేసు చట్టబద్ధతను ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ పిటిషన్ దాఖలు చేసుకోవడానికి అనుమతించింది. ఈ కేసులో రాహుల్‌గాంధీపై క్రిమినల్ చర్యలు కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగానికి సమానం అవుతుందని, అందుకే ఈ కేసులో క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేస్తూ కోర్టు తీర్పును వెలువరించింది.
కాగా, ప్రధాన పత్రికల్లో వచ్చిన ప్రకటనల్లో కరప్షన్ రేట్ కార్డ్ (మే 5 2023), 40 శాతం సర్కార్, 2019–2023 పాలనలో రాష్ట్ర ప్రజల నుండి 1,50,000 కోట్లకు పైగా దోచుకుందని అనే శీర్షికలతో ప్రకటనలు వచ్చాయి. ఈ ప్రకటనలను కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా డి. కె. శివకుమార్, శాసనసభ ప్రతిపక్ష నేత సిద్ధరామయ్య జారీ చేశారు. రాహుల్ గాంధీ ఎక్స్ పోస్టులో ఈ ప్రకటనలను షేర్ చేశారు. కాంగ్రెస్ జారీ చేసిన ఈ ప్రకటనలు.. తమపై నిరాధారమైన ఆరోపణలు చేసిందని బిజెపి ఆరోపించింది. కాంగ్రెస్ నేతలైన డికె. శివకుమార్, సిద్ధరామయ్య, రాహుల్‌గాంధీలపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 499 సెక్షన్ కింద పరువు నష్టం కేసులు పెట్టింది. అయితే ఈ కేసులో డిసెంబర్ 2024లో స్పెషల్ కోర్టు రాహుల్ వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపునిచ్చింది. జనవరి 2025లో కర్ణాటక హైకోర్టు రాహుల్‌గాంధీపై విచారణను నిలిపివేసింది.

# బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిక్ రెహమాన్ ప్రమాణం

## హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



**ఢాకా: ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ నేతృత్వంలో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధామంత్రిగా తారిక్ రెహమాన్ ప్రమాణం చేశారు. జాతీయ పార్లమెంట్ భవనంలోని సౌత్ ప్లాజాలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ స్వయంగా తారిక్ రెహమాన్ చేత ప్రమాణం చేయించారు. అనంతరం పలువురు మంత్రులతో కూడా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భారత్ తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాల్గొన్నారు. ప్రధాని మోడీకి బీఎన్‌పీ ఆహ్వానం పంపినప్పటికీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మక్రాన్ భారత్‌లో పర్యటిస్తుండటంతో ఆయన స్థానంలో ఓం బిర్లా ఢాకా వెళ్లారు. అంతకు ముందు నూతనంగా ఎన్నికైన ఎంపీల చేత బంగ్లాదేశ్ ఎన్నికల కమిషనర్ నాసిరుద్దీన్ ప్రమాణం చేయించారు. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ 13వ సార్వత్రిక ఎన్నికల్లో బీఎన్‌పీ పార్టీ భారీ విజయం సాధించింది. 297 స్థానాలకు ఎన్నికలు జరగ్గా 209 చోట్ల బీఎన్‌పీ అభ్యర్థులు గెలుపొందారు.

**మధ్యలోనే కాలేజీ విద్యను ఆపేసిన తారిక్**

తారిక్ రెహమాన్ ఢాకా విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చదవడం కోసం జాయిన్ అయ్యారు. తొలుత న్యాయ విభాగంలో చేరి, ఆ తర్వాత అంతర్జాతీయ సంబంధాల విభాగంలో చేరారు. అయితే, గ్రాడ్యుయేషన్ రెండో ఏడాదిలో చదువును ఆపేశారు. ఆ తర్వాత టెక్స్‌టైల్స్, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తుల వ్యాపారాలను ప్రారంభించారు. కాగా, తారిక్ రెహమాన్ 1994లో కార్డియాలజిస్ట్ డాక్టర్ జుబైదా రెహమాన్‌ను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఓ కుమార్తె ఉంది. ఆమె పేరు జైమా జర్నాజ్ రెహమాన్.

**క్రిమినల్, అవీనితి కేసులు నమోదు**

2001–2006 మధ్య తన తల్లి ఖాలిదా జియా బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న సమయంలో తారిక్ ప్రభుత్వం లో కీలక పాత్ర పోషించారు. అలాగే ప్రభుత్వానికి సమాంతరంగా పాలన సాగిస్తున్నారనే ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో అవామీ లీగ్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తారిక్‌పై క్రిమినల్, అవినీతి కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో కొన్ని కేసుల్లో తారిక్ దోషిగా తేలారు. 2004లో షేక్ హసీనా చేపట్టిన ర్యాలీపై గ్రెనేడ్ దాడి జరిగింది. ఈ దాడిలో 24 మంది మృతి చెందారు. పదుల మంది గాయపడ్డారు. హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తారిక్ రెహమాన్‌పై చర్యలు తీసుకుంది. ఈ దాడికి ప్రధాన సూత్రదారుడు తారిక్ అని తేలడంతో ఆయనకు జీవిత ఖైదు పడింది.

# బిజినెస్

# దిగొస్తున్న పుత్తడి.. 2 శాతం వరకు తగ్గిన తులం ధర

## మార్కెట్లోకి మారుతి ఈ-విటారా.. ప్రారంభ ధర రూ 10.99 లక్షలు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17
కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..ఎలక్ట్రిక్ వాహన సెగ్మెంట్‌లోకి ఎట్టకేలకు ప్రవేశించింది. కిందటేడాది చివర్లో ప్రదర్శించిన తన తొలి ఎలక్ట్రిక్ మాడల్ ఈ-విటారాను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ. 10.99 లక్షలుగా నిర్ణయించింది. బాస్(బ్యాటరీ-యాస్-సర్వీసెస్) ఆప్షన్‌తో కొనుగోలు చేయవచ్చును. ఇందుకోసం కొనుగోలుదారుడు అదనంగా కిలోమీటర్‌కు రూ. 3.99 చొప్పున చెల్లించాల్సివుంటుంది. 61 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, 49 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన మాడల్ 440 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది.
ఆన్‌లైన్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద రూ. 21 వేలు చెల్లించి ముందస్తుగా ఈ కారును బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపింది. ఇందుకోసం సంస్థ 1,100 నగరాల్లో 2 వేల చార్జింగ్ పాయింట్లను ఇప్పటికే ఏర్పాటు చేసింది. 2030 నాటికి దేశవ్యాప్తంగా లక్ష చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మారుతి చరిత్రలో ఇదొక కీలక మైలురాయి వంటిదని, ఎలక్ట్రిక్ రంగంలో తొలి అడుగుపడిందని, భవిష్యత్తులో ఈ సెగ్మెంట్ మరింత బలోపేతం అయ్యే అవకాశాలున్నాయని మారుతి సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ తెలిపారు. గడిచిన రెండేండ్లలో ఈవీ మార్కెట్ 4-5 శాతం వృద్ధిని నమోదు చేసుకుంటుందన్నారు. ఈ కారును ఇప్పటికే విదేశాల్లో సుజుకీ మోటర్ కార్పొరేషన్‌తో కలిసి విక్రయిస్తున్నది.

## రూ.5 వేలు దిగొచ్చిన కిలో వెండి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17
: బంగారం, వెండి ధరలు కొండదిగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేమి కారణంగా దేశీయంగా ధరలు 2 శాతం వరకు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. కిలో వెండి రూ. 2.45 లక్షలకు దిగిరాగా, బంగారం రూ. 1.57 లక్షలకు దిగొచ్చింది. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించిన సమాచారం ఆధారంగా వెండి రూ. 5 వేలు లేదా 2 శాతం తగ్గి రూ. 2.45 లక్షలకు పడిపోయినట్టు తెలిపింది. సోమవారం ఈ ధర రూ. 2.50 లక్షలుగా ఉన్నది.వెండితోపాటు 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ. 2,200 లేదా 1.4 శాతం తగ్గి రూ. 1,57,000కి తగ్గింది. ఆసియా మార్కెట్లకు సెలవు కావడం, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు తగ్గుముఖం పట్టడంతో భవిష్యత్తులో యూఎస్ ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలని చాయిస్ బ్రోకింగ్ కమోడిటీ అనలిస్ట్ కావేరి మోర్ తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి 1.65 డాలర్లు లేదా 5.15 శాతం తగ్గి 73.58 డాలర్లకు పడిపోయింది. అలాగే బంగారం 3.04 శాతం తగ్గి 4,907.70 డాలర్ల వద్ద ఉన్నది. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య చర్చలు ప్రారంభం కావడంతో వరుసగా రెండు రోజులుగా అతి విలువైన లోహాల ధరలు దిద్దుబాటునకు గురవుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ రీసర్చ్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

## ఆర్‌సీబీ మహిళా టీమ్‌కు చేతక్ స్కూటర్లు

పుణె, ఫిబ్రవరి 17
ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో లిమిటెడ్... మహిళా టీ-20 లీగ్‌లో గెలుపొందిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మహిళా టీం ప్రతి ఒక్క సభ్యురాలుకు నూతన చేతక్ సీ25ని బహుమతిగా అందచేస్తున్నట్టు సంస్థ ప్రకటించింది. ఇప్పటికే ఆర్‌సీబీ మహిళా టీమ్‌కు భాగస్వామిగా వ్యవహరిస్తున్న చేతక్..తాజాగా ఐపీఎల్ మహిళా టీమ్ విజేతలకు ఉచితంగా స్కూటర్‌ను ఇస్తున్నట్టు కంపెనీ ప్రెసిడెంట్ సుమీత్ నారంగ్ తెలిపారు.



# స్పోర్ట్స్

# నేడు భారత్, నెదర్లాండ్స్ పోరు

## బుమ్రాకు విశ్రాంతినిచ్చే చాన్స్



అహ్మదాబాద్
ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ఒడిసిపట్టుకోవాలన్న పట్టుదలతో ఉన్న టీమ్‌ఇండియా గ్రూపు దశలో ఆఖరి పోరుకు సిద్ధమైంది. బుధవారం నెదర్లాండ్స్‌తో భారత్ తలపడనుంది. అమెరికా, నమీబియా, పాకిస్థాన్‌పై వరుస విజయాలతో మంచి దూకుడు మీదున్న సూర్యకుమార్‌యాదవ్ సేన ఇప్పటికే సూపర్-8 బెర్తు దక్కించుకుని కప్ వేటలో మరో అడుగు వేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అంతగా అనుభవం లేని నెదర్లాండ్స్‌ను ఓడించి కీలకమైన సూపర్-8కు ముందు ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకోవాలని చూస్తున్నది. అయితే గత మూడు మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా బ్యాటర్లు స్పిన్నర్లను ఎదుర్కొవడంలో ఒకింత ఇబ్బందులు పడ్డారు.నమీబియా కెప్టెన్ గెరార్డ్ ఎరాస్మస్‌తో పాటు గత మ్యాచ్‌లో పాక్ స్పిన్నర్లు ఉస్మాన్ తారిఖ్, సయిమ్ ఆయూబ్ బౌలింగ్‌లో పరుగులు రాబట్టడంలో అంతగా సఫలం కాలేకపోయారు. ఈ నేపథ్యంలో నెదర్లాండ్స్ మ్యాచ్ ద్వారా ఆ లోపాలను సరిదిద్దుకునే పనిలో పడ్డారు. మంగళవారం మోతెరా స్టేడియంలో జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో యువ బ్యాటర్లు తిలక్‌వర్మ, రింకూసింగ్‌కు చీఫ్ కోచ్ గౌతం గంభీర్ సూచనలు ఇస్తూ కనిపించాడు. ఇదిలా ఉంటే స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే చాన్స్ కనిపిస్తుండగా, సిరాజ్, అర్ష్‌దీప్‌సింగ్‌తో అటాకింగ్ చేయనుంది. ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న అభిషేక్‌శర్మ ఈ మ్యాచ్‌లోనైనా ఖాతా తెరుస్తాడా అన్నది చూడాలి.

# ఆసీస్ ఔట్.. సూపర్-8లో జింబాబ్వే..

## ఐర్లాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం







పల్లెకిలె
టీ20 ప్రపంచకప్‌లో మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా ప్రస్థానం అధికారికంగా ముగిసింది. జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య మంగళవారం జరుగాల్సిన గ్రూపు-బీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. ఎడతెరిపిలేని వర్షంతో కనీసం ఒక్క బంతి పడకుండానే ముగిసింది. మైదానం పూర్తిగా చిత్తడిగా మారడం, ఆటకు ఏమాత్రం అనుకూలంగా లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో మరో మ్యాచ్ మిగిలుండగానే ఆసీస్ మెగాటోర్నీకి దూరం కాగా, ఒక పాయింట్ ఖాతాలో వేసుకున్న జింబాబ్వే సూపర్-8 బెర్తు దక్కించుకుంది.గ్రూపు-బీ నుంచి ఆతిథ్య శ్రీలంకతో పాటు జింబాబ్వే తదుపరి రౌండ్‌కు అర్హత సాధించగా, ఆసీస్, ఐర్లాండ్, ఒమన్ ఇంటిబాట పట్టాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక దాంట్లో గెలిచి రెండింటిలో ఓడిన కంగారూలు తమ ఆఖరి లీగ్ పోరులో ఈనెల 20న ఒమన్‌తో తలపడనున్నారు. 2009 తర్వాత ఆసీస్ గ్రూపు దశలోనే నిష్క్రమించడం ఇది తొలిసారి. టోర్నీకి ముందే స్టార్ బౌలర్లు ప్యాట్ కమిన్స్‌తో పాటు జోష్ హాజిల్‌వుడ్ దూరం కాగా, తొలి రెండు మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయంతో అందుబాటులో లేకుండాపోయాడు. మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్లలో ఒకటిగా భావించిన ఆసీస్ గ్రూపు దశలోనే వెనుదిరుగడంతో ఆ దేశ అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. గ్రూపు-ఏ మినహా అన్ని గ్రూపుల నుంచి సూపర్-8 బెర్తులు ఖాయం కాగా, మిగిలిన ఒక బెర్తు కోసం అమెరికా, పాకిస్థాన్ మధ్య పోటీ కొనసాగుతున్నది.

## నేపాల్ నయా చరిత్ర.. స్కాట్లాండ్‌పై ఘన విజయం

### టీ20 ప్రపంచకప్‌లో తొలి గెలుపు




ముంబై
క్రికెట్ పసికూన నేపాల్ కొత్త చరిత్ర లిఖించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుతున్న నేపాల్ టీ20 ప్రపంచకప్‌లో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. తమ ఆఖరి గ్రూపు పోరులో స్కాట్లాండ్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్కాటిష్ టీమ్‌పై సమష్టి ప్రదర్శనతో సత్తాచాటారు. వందలాది మంది తమ దేశ క్రికెట్ అభిమానుల సమక్షంలో నేపాల్ అద్భుత ప్రదర్శనతో కదంతొక్కింది. తొలుత సోంపాల్(3/25), నందన్‌యాదవ్(2/34) ధాటికి స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 170/7 స్కోరు చేసింది.ఓపెనర్ మిచెల్ జోన్స్(71) ధనాధన అర్ధసెంచరీతో చెలరేగగా, మిగతావారు అంతగా ఆకట్టుకోలేకపోయారు. లక్ష్యఛేదనలో నేపాల్ 19.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. దీపేంద్రసింగ్ ఐరీ(23 బంతుల్లో 50 నాటౌట్, 4ఫోర్లు, 3సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో అదరగొట్టాడు. ఓపెనర్లు కుశాల్(43), ఆసిఫ్ షేక్(33) మెరుగైన శుభారంభాన్ని అందించారు. ఆఖర్లో గుల్షన్(24 నాటౌట్)తో కలిసి ఐరీ..జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. ఐరీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.